# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.10-03-2017 శుక్రవారం సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, | సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 06-03-2017. | విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/480 - ది.08-02-2017న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/481- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతిరోజూ షుమారుగా 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరములో వివిధ వార్డుల యందు ఉంచిన డంపర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్‌కు తరలించి చెత్తను బిగ్ టిప్పర్ వాహనముల ద్వారా పాతపాడు డంపింగ్ యార్డుకు తరలించుట జరుగుచున్నది.

ప్రస్తుతం నగరపాలక సంస్థ యొక్క సొంత బిగ్ టిప్పర్ వాహనములకు పునరావృత రిపేర్లు వచ్చుచున్నందున 4 వాహనములతో మాత్రమే రోజూ ఉత్పన్నమగుచున్న చెత్తను తరలింపు ప్రక్రియ జరుగుచున్నది. పాతపాడు డంపింగ్ యార్డుకు వెళ్ళు మార్గము పూర్తిగా పాడైపోవుట వలన నగరపాలక సంస్థ బిగ్ టిప్పర్స్ పూర్తిగా మరమ్మత్తులకు లోనగుచున్నవి. కావున, వీటిని అధిగమించుటకు కమీషనరు గారు బిగ్ టిప్పర్స్ (10 టైర్స్) కాంట్రాక్టు పద్ధతిపై తీసుకోవలసినదిగా ఆదేశించినారు.

కావున, నగరంలో ఉత్పన్నమగుచున్న చెత్తను **సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్ నుండి పాతపాడు డంపింగ్ యార్డుకు** చెత్తను బిగ్ టిప్పర్ వాహనముతో తీసుకొని వెళ్ళుటకు కాంట్రాక్టు పద్ధతిపై 1 టన్ను చెత్తను 1 Km కు తరలించుటకుగాను SSR రేట్ల ప్రకారంగా అంచనాలు తయారుచేయడమైనది.

| వరుస సంఖ్య | వి వ ర ణ | పరిమాణం Kms. | విలువ 1 Tone/ Km కి రూ. | మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | నగరంలో ఉత్పన్నమగుచున్న చెత్తను సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్ నుండి పాతపాడు డంపింగ్ యార్డుకు చెత్తను బిగ్ టిప్పర్ వాహనములతో తీసుకుని వెళ్ళుటకు కాంట్రాక్టు పద్ధతిపై, ఆయిల్, డ్రైవరు జీతం మరియు తదితరములు, బిగ్ టిప్పర్ వాహనముల రుసుము చెల్లింపు (లోడింగ్ పాయింట్ to అన్-లోడింగ్ పాయింట్‌కు మాత్రమే) 1 టన్ను చెత్తను 1 Km. తరలింపు ఆధారంగా తయారు చేయబడతాయి మరియు ప్రతి టిప్పర్ ప్రతి ట్రిప్ కోసం కనీసం 10 టన్నుల చెత్త తరలించాలి. ఏజెన్సీ ఎటువంటి అవశేషాలు లేకుండా సంబంధిత | 3,50,800 | 14.25 | 49,98,900 |

| | | | | |
|---|---|---|---|---|
| | ట్రాన్స్‌ఫర్‌స్టేషన్‌లో ఒక రోజు ఉత్పత్తి మొత్తం చెత్త తీసుకొని వెళ్ళాలి.<br>***గమనిక:***<br>1) చెత్తను తరలించే సమయమున చెత్త రోడ్డుపై పడకుండా టార్పాలిన్‌తో చెత్తపై కప్పు ఏర్పాటు చేసుకొనవలెను.<br>2) ప్రతి ట్రిప్ విధిగా చెత్త యొక్క బరువును Weigh bridge నందు నమోదు చేయించవలెను. 1 Tone చెత్తను 1 Km. తరలించుటకు రూ.14.25 పై.<br>3) చెత్త తరలింపునకు ఉపయోగించు వాహనమునకు వెహికల్ ట్రాక్కింగ్ సిస్టమ్ యొక్క యూనిట్‌ను కాంట్రాక్టరు యొక్క సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకొనవలెను. | | | |
| Total Amount Rs. = | | | | 49,98,900 |
| (Or) Say = | | | | 49,99,700-00 |

కావున, పైన పేర్కొనబడిన అంచనాలకు చెత్తను తరలించుటకు బిగ్ టిప్పర్ వాహనములతో సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్ నుండి డంపింగ్ యార్డుకు షుమారుగా 16 Km లు దూరం (ఒక వైపు మాత్రమే). కావున 10 టన్నుల చెత్తను తరలించుటకు 1 ట్రిప్‌కు 10 టన్నుల చెత్త x 16 Km. దూరం x రూ.14.25 పై.లు (1 Tone చెత్తను 1 Km. తరలించుటకు) = రూ.2,280/- లు ఖర్చు అగుచున్నది.

కావున, పైన పేర్కొనబడిన విధంగా చెత్తను **సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్** నుండి డంపింగ్ యార్డుకు బిగ్ టిప్పర్ ద్వారా తరలించుటకు కాంట్రాక్టు పద్ధతిపై తీసుకొనుటకుగాను అగు అంచనాల విలువ రూ.49,99,700/-లకు పరిపాలనా ఆమోదం కొరకు, టెండర్ పిలుచుటకు మరియు ఈ అంచనాలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల నుండి ఖర్చు చేయుటకు స్థాయీ సంఘం వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదం కోరుతూ ముందుంచటమైనది.

(Rc.V1-152331/2016)

(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.463, తేది: 08-02-2017 నందు "కిలోమీటరుకు రేటు చెల్లించు ప్రాతిపదికన లేదా ట్రిప్పువైజ్‌గా ఎంత ఖర్చు అగునో పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది")

3/482- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతిరోజూ షుమారుగా 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరములో వివిధ వార్డుల యందు ఉంచిన డంపర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్‌కు తరలించి చెత్తను బిగ్ టిప్పర్ వాహనాల ద్వారా పాతపాడు డంపింగ్ యార్డుకు తరలించుట జరుగుచున్నది.

ప్రస్తుతం నగరపాలక సంస్థ యొక్క సొంత బిగ్ టిప్పర్ వాహనములకు పునరావృత రిపేర్లు వచ్చుచున్నందున 4 వాహనములతో మాత్రమే రోజూ ఉత్పన్నమగుచున్న చెత్తను తరలింపు ప్రక్రియ జరుగుచున్నది. పాతపాడు డంపింగ్ యార్డుకు వెళ్ళు మార్గము పూర్తిగా పాడైపోవుట వలన నగరపాలక సంస్థ బిగ్ టిప్పర్స్ పూర్తిగా మరమ్మత్తులకు లోనగుచున్నవి. కావున, వీటిని అధిగమించుటకు కమీషనరు గారు బిగ్ టిప్పర్స్ (10 టైర్స్) కాంట్రాక్టు పద్ధతిపై తీసుకోవలసినదిగా ఆదేశించినారు.

కావున, నగరంలో ఉత్పన్నమగుచున్న చెత్తను **ఆటోనగర్ ట్రాన్స్ఫర్‌స్టేషన్ నుండి పాతపాడు డంపింగ్ యార్డుకు** చెత్తను బిగ్ టిప్పర్ వాహనముతో తీసుకొని వెళ్ళుటకు కాంట్రాక్టు పద్ధతిపై 1 టన్ను చెత్తను 1 Km కు తరలించుటకుగాను SSR రేట్ల ప్రకారంగా అంచనాలు తయారుచేయడమైనది.

| *వరుస సంఖ్య* | *వి వ ర ణ* | *పరిమాణం Kms.* | *విలువ 1 Tone/ Km కి రూ.* | *మొత్తం రూ.* |
|---|---|---|---|---|
| 1 | నగరంలో ఉత్పన్నమగుచున్న చెత్తను ఆటోనగర్ ట్రాన్స్ఫర్‌స్టేషన్ నుండి పాతపాడు డంపింగ్ యార్డుకు బిగ్ టిప్పర్ వాహనముతో తీసుకుని వెళ్ళుటకు కాంట్రాక్టు పద్ధతిపై, ఆయిల్, డ్రైవరు జీతం మరియు తదితరములు, బిగ్ టిప్పర్ వాహనములు రుసుము చెల్లింపు (లోడింగ్ పాయింట్ to అన్-లోడింగ్ పాయింట్‌కు మాత్రమే) 1 టన్ను చెత్తను 1 Km. తరలింపు ఆధారంగా తయారు చేయబడతాయి మరియు ప్రతి టిప్పర్ ప్రతి ట్రిప్ కోసం కనీసం 10 టన్నుల చెత్త తరలించాలి. ఏజెన్సీ ఎటువంటి అవశేషాలు లేకుండా సంబంధిత ట్రాన్స్ఫర్‌స్టేషన్‌లో ఒక రోజు ఉత్పత్తి మొత్తం చెత్త తీసుకొని వెళ్ళాలి.<br>***<u>గమనిక:</u>***<br>1) చెత్తను తరలించే సమయమున చెత్త రోడ్డుపై పడకుండా టార్పాలిన్‌తో చెత్తపై కప్పు ఏర్పాటు చేసుకొనవలెను.<br>2) ప్రతి ట్రిప్ విధిగా చెత్త యొక్క బరువును Weigh bridge నందు నమోదు చేయించవలెను. 1 Tone చెత్తను 1 Km. తరలించుటకు రూ.14.25 పై.<br>3) చెత్త తరలింపునకు ఉపయోగించు వాహనమునకు వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ యొక్క యూనిట్‌ను కాంట్రాక్టరు యొక్క సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకొనవలెను. | 3,50,800 | 14.25 | 49,98,900 |
| | Total Amount Rs. = | | | 49,98,900 |
| | (Or) Say = | | | 49,99,700-00 |

కావున, పైన పేర్కొనబడిన అంచనాలకు చెత్తను తరలించుటకు బిగ్ టిప్పర్ వాహనముతో ఆటోనగర్ ట్రాన్స్ఫర్‌స్టేషన్ నుండి డంపింగ్ యార్డుకు షుమారుగా 27 Km. లు దూరం (ఒక వైపు మాత్రమే). కావున 10 టన్నుల చెత్తను తరలించుటకు 1 ట్రిప్‌కు 10 టన్నుల చెత్త x 27 Km దూరం x రూ.14.25 పై.లు (1 Tone చెత్తను 1 Km తరలించుటకు) = రూ.3,848/- లు ఖర్చు అగుచున్నది.

కావున, పైన పేర్కొనబడిన విధంగా చెత్తను **ఆటోనగర్ ట్రాన్స్ఫర్‌స్టేషన్** నుండి డంపింగ్ యార్డుకు బిగ్ టిప్పర్ ద్వారా తరలించుటకు కాంట్రాక్టు పద్ధతిపై తీసుకొనుటకుగాను అంచనాల విలువ రూ.49,99,700/-లకు పరిపాలనా ఆమోదం కొరకు, టెండర్ పిలుచుటకు మరియు ఈ అంచనాలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల

నుండి ఖర్చు చేయుటకు స్థాయీ సంఘం వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదం కోరుతూ ముందుంచటమైనది.

(Rc.V1-152332/2016)

(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.464, తేది: 08-02-2017 నందు "కిలోమీటరుకు రేటు చెల్లించు ప్రాతిపదికన లేదా ట్రిప్పువైజ్‌గా ఎంత ఖర్చు అగునో పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది")

4/483- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న 32 మంది ఎయిర్‌టెక్, జె.సి.బి. ప్రొక్లైనర్, బాబ్ కాట్ ఆపరేటర్లు మరియు హెల్పర్ల యొక్క కాల పరిమితి ది.28-2-2017 నాటికి ముగియుచున్నది. కావున, అధికారుల యొక్క ఆదేశముల మేరకు ఈ 32 మంది సిబ్బందిని మరియొక 9 నెలల కాలంపాటు వినియోగించుకొనుటకు ది.01-03-2017 నుండి ది.30-11-2017 వరకు వేతనాలు చెల్లించుటకు అంచనాలను ఈ క్రింది విధంగా పొందుపరచబడినది.

| *క్రమ సంఖ్య* | *సిబ్బంది* | *ది.01-03-2017 నుండి ది.30-11-2017 వరకు* | *నిర్ణయించబడిన వేతనం (రూ.లలో)* | *అంచనా మొత్తము (రూ.లలో)* |
|---|---|---|---|---|
| 1 | ఆపరేటర్లు (24) | 24 x 275 రోజులు = 6600 పని దినములు | 480/- రోజునకు | 31,68,000-00 |
| 2 | హెల్పర్లు (8) | 8 x 9 నెలలు = 72 పని నెలలు | 11000/- ఒక నెలకు | 7,92,000-00 |
| | | | | 39,60,000-00 |
| Add: ESI @ 4.75% | | | | 1,88,100-00 |
| Add: Provident Fund @ 13.36% | | | | 5,29,056-00 |
| మొత్తము | | | | 46,77,156-00 |
| (లేక) మొత్తము | | | | 46,80,000-00 |

కావున, పైన పేర్కొనబడిన విధముగా ది.1-3-2017 నుండి ది.30-11-2017 వరకు వెహికల్ డిపో మెకానిక్స్ సెక్షన్ నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనాల అంచనాలు తయారు చేయగా షుమారుగా రూ.46.80 లక్షల వ్యయం అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయం రూ.46.80 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V2-103401/2017)

5/484- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సర్కిల్-II ఏరియాలోని గోవిందరాజుల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, మహంతి మార్కెట్ కాంప్లెక్సు, వెలిదండ్ల హనుమంతరాయ కమర్షియల్ కాంప్లెక్సు, డా.యన్.టి.ఆర్. పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్సు, అరండల్ మున్సిపల్ కార్పోరేషన్ కాంప్లెక్సు, అజిత్‌సింగ్ నగర్ యం.కె.బేగ్ షాపింగ్ కాంప్లెక్సు, సింగ్‌నగర్ స్టేడియం కాంప్లెక్సు, మధురానగర్ షాపింగ్ కాంప్లెక్సు, దుర్గాపురం మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, రాజగోపాలాచారి మార్కెట్ కాంప్లెక్సు, రాజగోపాలాచారి మార్కెట్ న్యూ షాప్స్ కాంప్లెక్సు, సన్యాసిరాజు స్ట్రీట్ కాంప్లెక్సు, గరిమెళ్ళ సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్సు-II, శ్రీకృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు, రెహమాన్ పార్క్ షాప్స్, గుజ్జుల సరళాదేవి**

**కళ్యాణమండపము సమీపమున స్టాల్స్, శాంతి నగర్ మార్కెట్, ప్రకాష్‌నగర్ ఫిష్ మార్కెట్‌ల** నందలి ఈ దిగువ తెలిపిన విధముగా షాపుల లీజు కాలములు పూర్తి అయినందున మరియు సదరు షాపుల లీజు కాలములు 25 సంవత్సరములలోపున ఉన్నవి. (షాపు వారి జాబితా జతపరచడమైనది Toc.Nos.179809, 179812)

| S. No. | Com plex No. | Name of the Complex | Total No. of Shops / Plat-forms to be renewed | Shopwise No. of Spells has to be renewed | | Total Difference amount arise of the renewal Per month Rs. |
|---|---|---|---|---|---|---|
| | | | | No. of Shops / PFs | No. of Spells | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 34 | GOVINDARAJULU MARKET SHOPPING COMPLEX | 53 | 53 | 1 | 24,659 |
| 2 | 35 | MAHANTHI MARKET COMPLEX | 75 | 75 | 1 | 37,766 |
| 3 | 36 | VELIDANDLA HANUMANTHARAYA COMMERCIAL COMPLEX | 1 | 1 | 2 | 1,777 |
| 4 | 32 | Dr .NTR PARKING-CUM-COMMERCIAL COMPLEX | 19 | 15 | 1 | 30,213 |
| | | | | 4 | 2 | 1,952 |
| 5 | 33 | ARUNDAL MUNICIPAL CORPORATION COMPLEX | 6 | 5 | 1 | 19,484 |
| | | | | 1 | 2 | 745 |
| 6 | 19 | AZITH SINGH NAGAR MK BAIG SHOPPING COMPLEX | 2 | 2 | 1 | 185 |
| 7 | 20 | SINGHNAGAR STADIUM COMPLEX | 3 | 3 | 1 | 796 |
| 8 | 22 | MADHURANAGAR SHOPPING COMPLEX | 2 | 2 | 1 | 474 |
| 9 | 23 | DURGAPURAM MARKET SHOPPING COMPLEX | 2 | 2 | 1 | 626 |
| 10 | 24 | RAJAGOPALACHARI MARKET COMPLEX | 18 (Shops) | 18 | 1 | 17,593 |
| | | | 111 (Platforms) | 111 | 2 | 7,555 |
| 11 | 25 | RAJAGOPALACHARI MARKET NEW SHOPS COMPLEX | 2 | 2 | 1 | 667 |
| 12 | 27 | SANYASIRAJU STREET COMPLEX | 1 | 1 | 1 | 11,850 |
| 13 | 29 | GARIMELLA SATYANARAYANA SHOPPING COMPLEX-II | 5 | 5 | 1 | 5,753 |
| 14 | 30 | SRI KRISHNADEVARAYA SHOPPING COMPLEX | 6 | 6 | 1 | 6,119 |
| 15 | 31 | RAHIMAN PARK SHOPS | 3 | 3 | 1 | 1,999 |
| 16 | 58 | OPP.TO GUJJULA SARALADEVI KALYANA MANDAPAM STALLS | 5 | 5 | 1 | 759 |
| 17 | 66 | SANTHI NAGAR MARKET | 30 | 30 | 1 | 5,999 |
| 18 | 70 | PRAKASH NAGAR FISH MARKET | 7 | 7 | 1 | 1,167 |
| **TOTAL** | | | **351** | | | **1,78,138** |

2) అందువలన, ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.2015-02-11, Dt.1J/2015/1148 నెంబరు ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు (షాపుల లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది Toc.No.179809, 179812) రెన్యూవల్ చేయవలసియున్నది. సదరు షాపులకు ప్రస్తుతమున్న అద్దెపై 33.33% పెంపుదలచేసి, నెలసరి అద్దెపై అమలులో గల రేట్ల ప్రకారము సేవాపన్ను / భవిష్యత్తులో ప్రభుత్వం వారు నిర్ణయించిన ఇతర పన్నులతో కలిపి

అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలము వరకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవబడమైనది.
(Rc.N1-159377/2016)

6/485- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **దర్శిపేట వెజిటబుల్ మార్కెట్, పటమటలంక, కృష్ణలంక షాపింగ్ కాంప్లెక్సు, బియ్యపు కొట్ల బజార్ కాంప్లెక్సు, ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్సుల** నందలి ఈ దిగువ తెలిపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున మరియు సదరు షాపుల లీజుకాలములు 25 సంవత్సరముల లోపున ఉన్నవి. (షాపు వారి జాబితా జతపరచడమైనది Toc No.179747).

| Sl. No. | Com plex No. | Name of the Complex | Total No. of Shops to be renewed | Shopwise No. of Spells has to be renewed | | Total Difference amount arise of the renewal Per month Rs. |
|---|---|---|---|---|---|---|
| | | | | No. of Shops | No. of Spells | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 39 | Darsipet Vegetable Market, Patamata Lanka. | 3 | 3 | 1 | 822 |
| 2 | 40 | Krishna Lanka Shopping Complex | 3 | 3 | 1 | 2,176 |
| 3 | 41 | Biyyapukotla Bazar Complex | 1 | 1 | 1 | 337 |
| 4 | 42 | Indira Gandhi Municipal Corporation Stadium Complex | 1 | 1 | 1 | 19,275 |
| **TOTAL** | | | **8** | | | **22,610** |

అందువలన, ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-02-2015 ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు (షాపుల లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది Toc.No.179747) రెన్యూవల్ చేయవలసియున్నది. సదరు షాపులకు ప్రస్తుతమున్న అద్దెపై 33.33% పెంపుదలచేసి, నెలసరి అద్దెపై అమలులో గల రేట్ల ప్రకారము సేవా పన్ను / భవిష్యత్తులో ప్రభుత్వము వారు నిర్ణయించిన రేట్ల ప్రకారము యితర పన్నులతో కలిపి లీజుదారులు అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలము లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N1-159379/2016)

7/486- విజయవాడ నగరములో ప్రధాన రోడ్లు మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను పరిశుభ్రముగా ఉంచుటకు (24x7) Litter Free Zone చేయుటకు 56 కిలోమీటర్లు 3 షిఫ్టులలో శుభ్రపరచుటకు ఆధునిక పద్ధతులలో నిర్వహించుటకు టెండర్ పిలిచి అర్హత కలిగిన సంస్థ M/s.BVG India Limited, Pune వారికి 4 నెలలకు అప్పగించుటకు రూ.1,75,00,000/-లు మంజూరు చేయుచూ ది.29-1-2016న తీర్మానం నెం.531 ద్వారా ఆమోదించియున్నారు.

ది.8-1-2016న, Litter Free Zone పనిని M/s.BVG India Limited, Pune వారికి అప్పగించగా ది.27-1-2016 నుండి ప్రారంభించినారు. కానీ, వారు పారిశుద్ధ్యం సరిగా నిర్వహించని కారణముగా అనేకసార్లు నోటీసులు జారీ చేయటమైనది. అయిననూ వారి పని విధానము సరిగా లేనందున ది.21-3-2016న కాంట్రాక్ట్ రద్దు చేయడమైనది.

స్టాండింగ్ కమిటీ వారి తీర్మానం నెం.44/162, తేది: 7-5-2016 ప్రకారం తెలుగు యువజన సంఘం ప్రెసిడెంట్ పి.సత్యవతి 1) బంగారు తల్లి మదర్ థెరిస్సా - ప్రెసిడెంట్ శ్రీమతి టి.రమణమ్మ, 2) మెస్సర్స్ దుర్గాభవాని డ్వాక్వా గ్రూపు - ప్రెసిడెంట్ శ్రీ ఎస్.మల్లేశ్వరరావులతో సదరు Litter Free Zone పనులను నిర్వహించుటకు ది.7-5-2016 నుండి ది.31-8-2016 వరకు Rc.No.A/1130/2014, తేది: 4-8-2014 ప్రకారం ఒక వర్కరునకు రోజుకు రూ.303/-లు చొప్పున చెల్లించు విధముగా స్పష్టె ఆర్డర్ ఇవ్వటం జరిగినది. అటులనే పైన పేర్కొన్న మూడు గ్రూపుల వారి శానిటేషన్ వర్కర్లను లిట్టర్ ఫ్రీ ప్రోగ్రామ్ నిర్వహణకు ఆఫీసుకు స్పష్టె చేసినారు.

ది.1-9-2016 నుండి ది.31-3-2017 వరకు 7 నెలలకు Litter Free Zone వర్కు నిర్వహించుటకు అగు వ్యయము రూ.1,33,56,000/-లు టెండర్లు ఆహ్వానించుటకుగాను ది.25-8-2016న కమీషనరు గారు ఆదేశములు జారీ చేసినారు.

ది.2-9-2016న, ఈనాడు మెయిన్ ఎడిషన్ దినపత్రిక నందు ప్రకటన ఇవ్వటం జరిగినది. Litter Free Zone నిమిత్తం 180 మంది వర్కర్లు కావాలని ఒక వర్కరుకు రోజుకు రూ.350/-లు చొప్పున స్పష్టె చేయవలసినదిగా ప్రకటన చేయుట జరిగినది.

సదరు ప్రకటన ప్రకారం 24 మంది టెండరుదార్లు పాల్గొని వారు స్పష్టె రేటును నమోదు చేసినారు. సదరు టెండర్లను ది.14-9-2016న తెరచి కంపారిటివ్ స్టేట్మెంట్‌ను తయారుచేసి కమీషనరు గారికి సమర్పించుట జరిగినది. సదరు టెండర్లలో నో-లాస్ - నో-ప్రాఫిట్ క్రింద (1) వి.సీతారామ్, (2) సిహెచ్.శాంతి స్వరూప్, (3) ఆర్.ప్రసాద్‌లు వారి టెండర్లలో రూ.350/-లు చొప్పున ఒకే ధర కోట్ చేసినారు. ముగ్గురు టెండరుదార్లు ఒకే రేటును కోట్ చేసిన కారణముగా వారికి 2015-16 సంవత్సరమునకు సంబంధించిన టర్నోవర్ వివరములను అడుగుటకు అనుమతి కోరుతూ ది.31-8-2016న కాంట్రాక్ట్ పీరియడ్ పూర్తి అయిన కారణముగా టెండర్లు ఫైనలైజ్ అయ్యేవరకు పాత వారి ద్వారానే ది.1-9-2016 నుండి పని చేయించుటకు అనుమతి కోరడమైనది (ది.26-9-2016) (N.F.P. No.107).

సదరు నోటుపై కమీషనరు గారు ది.5-10-2016న N.F.P. No.109 ద్వారా Pl. discuss అని పేర్కొనినారు.

పని చేసిన వర్కర్ల వేతనం కొరకు వత్తిడి తీసుకురావటం వలన 2016 సెప్టెంబరు నెలకు 180 మంది వర్కర్లను స్పష్టె చేసిన ప్రకారం 1) బంగారు తల్లి మదర్ థెరిస్సా - ప్రెసిడెంట్ శ్రీమతి టి.రమణమ్మ, 2) మెస్సర్స్ దుర్గాభవాని డ్వాక్వా గ్రూప్ - ప్రెసిడెంట్ శ్రీ ఎస్.మల్లేశ్వరరావు, 3) మెస్సర్స్ తెలుగు యువజన సంఘం - ప్రెసిడెంట్ శ్రీమతి పి.సత్యవతి వారికి కాంట్రాక్ట్ ఎమౌంట్ రూ.14,49,249/-లను ఆడిట్ అబ్జర్వేషన్‌కు లోబడి బిల్లును ఆడిట్ వారు పాస్ చేసినారు.

కమీషనరు గారితో చర్చించిన పిమ్మట G.O.Ms.No.279, dt.31-12-2015ను అమలుపరచుటకుగాను సిటీ టాస్క్ ఫోర్సు కమిటీని ఏర్పాటు చేయుట, ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్ వారికి ఫైనాన్షియల్ ఎస్టిమేషన్ లేఖ తయారు చేయుట, టెక్నికల్ శాంక్షన్ కొరకు ఇంజనీరు-ఇన్-చీఫ్ వారికి లేఖ తయారుచేయుట మొదలైన పనులతో ముమ్మరమైన చర్యలు జరుగుట వలన G.O.Ms.No.279 ఒకటి, రెండు నెలలలో పూర్తగుననే

కారణముచేత టెండర్లను రద్దుపరచమని మౌఖికముగా చెప్పిన కారణముగా కాంట్రాక్టర్ల EMD లను తిరిగి వారికి ఇవ్వబడినవి. మరియు అదే సమయములో కమీషనరు గారి ఆకస్మిక తనిఖీలలో భాగంగా ది.8-11-2016న F12 & F2 బీరువాను సీజ్‌చేసి, ది.27-12-2016న సీజ్ తొలగించుట జరిగినది.

ప్రస్తుతం టెండర్లు రద్దు చేసిన కారణముచేత మరియు G.O.Ms.No.279 అమలు చేయుటకు, సమయము అవసరమై ఉన్నందున, లిట్టర్ ఫ్రీ జోన్ శానిటేషన్ పనులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండుటకు తిరిగి టెండర్ల ప్రక్రియ గానీ, లేదా G.O.Ms.No.279 అమలు చేయుటకు గానీ తగు సమయం అవసరమై ఉన్నందున అప్పటివరకు సదరు పాత గ్రూపులను తప్పనిసరి పరిస్థితులలో వేరే మార్గము లేక వారి చేతనే శానిటేషన్ పనులు కొనసాగించబడుచున్నవి.

కనుక, ది.01-09-2016 నుండి పాత గ్రూపుల వారి చేతనే పని చేయించుట జరిగినది. పని చేసిన కాలమునకు వర్కర్లకు వేతనములు చెల్లించవలసివున్నది. ప్రస్తుతం లిట్టర్ ఫ్రీ జోన్ పనులు 3 గ్రూపుల ద్వారానే కొనసాగించుట జరుగుచున్నది. కావున, ది.01-09-2016వ నెలకు చెల్లించిన రూ.14,49,249/-లను క్రమబద్ధం చేయుటకు మరియు ది.01-10-2016 నుండి ది.30-11-2016 వరకు పని చేసిన కాలమునకు అవుట్ సోర్సింగ్ వర్కర్లకు వేతనములు చెల్లించవలసి ఉన్నందున సదరు పై 3 గ్రూపుల ఖాతాల ద్వారా అవుట్ సోర్సింగ్ వర్కర్లకు వారి బ్యాంకు ఖాతాల నందు నేరుగా జమ చేయుటకు అగు వ్యయం రూ.32,24,600/-లు మొత్తం 3 నెలలకుగాను రూ.46,73,849/-లు మంజూరు చేయవలసినదిగాను కోరుతూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘం వారి ముందు ఉంచటమైనది.

(Rc.F2-152020/2015)

8/487- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు ప్రస్తుతం 65 మంది కాంట్రాక్టు డ్రైవర్ల యొక్క కాంట్రాక్టు పీరియడ్ ది.31-01-2017తో ముగియుచున్నందున సదరు CMOH గారు వీరి యొక్క సేవలను మరియొక 4 నెలలపాటు వినియోగించుకొనవలసినదిగా U.O.Note ద్వారా తెలియపరచినారు. సదరు CMOH గారి U.O.Note ప్రకారంగా 65 మంది కాంట్రాక్టు డ్రైవర్లను మరియొక 4 నెలలపాటు వినియోగించుకొనుటకు రూ.44.30 లక్షల అంచనాలతో తయారు చేయటమైనది.

కావున, పైన పేర్కొనబడిన విధముగా 65 మంది కాంట్రాక్టు డ్రైవర్ల సేవలను మరియొక 4 నెలలపాటు వినియోగించుకొనుటకు అగు అంచనా రూ.44.30 లక్షలతో పరిపాలనా ఆమోదం కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.F13-123536/2016)

9/488- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు ప్రస్తుతము 56 మంది కాంట్రాక్టు క్లీనర్ల యొక్క కాంట్రాక్టు పిరియడ్ ది.31-01-2017తో ముగియుచున్నందున సదరు CMOH గారు వీరి యొక్క సేవలను మరియొక 4 నెలలపాటు వినియోగించుకొనవలసినదిగా యు.ఓ.నోటు ద్వారా తెలియపరిచినారు. సదరు CMOH గారి యు.ఓ.నోటు ప్రకారంగా 56 మంది కాంట్రాక్టు క్లీనర్లను మరియొక 4 నెలలపాటు వినియోగించుకొనుటకు రూ.29.11 లక్షల అంచనాలతో తయారుచేయటమైనది.

కావున, పైన పేర్కొనబడిన విధముగా 56 మంది కాంట్రాక్టు క్లీనర్లను మరియొక 4 నెలలపాటు వీరి సేవలను వినియోగించుకొనుటకు అగు అంచనాలను రూ.29.11 లక్షలతో పరిపాలనా ఆమోదం కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవట్మైనది.

(Rc.F13-123536/1/2016)

10/489- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో వున్న జిమ్‌లు, స్టేడియమ్‌లు మరియు స్విమ్మింగ్ పూల్స్ నందు 10 మంది జిమ్ కోచ్‌లు, ముగ్గురు (3) స్విమ్మింగ్ కోచ్‌లు, ఒక యోగా కోచ్ మరియు ఒక హాకీ కోచ్ మొత్తం కలిపి 15 మంది కోచ్‌లు కాంట్రాక్టు పద్ధతిపై 2006వ సంవత్సరం నుండి పని చేయుచున్నారు. వారి యొక్క సేవల కాల పరిమితిని విడతల వారీగా పొడిగించడం జరుగుచున్నది. ప్రస్తుతం వారి కాల పరిమితి డిసెంబరు-2016తో ముగిసియున్నది.

నగరపాలక సంస్థ ఆధీనంలోని వివిధ శిక్షణా శిబిరములను నడుపుటకు వీరి యొక్క అవసరం ఉన్నది. కావున, వీరి యొక్క కాల పరిమితి మరియొక సంవత్సరం అనగా జనవరి-2017 నుండి డిసెంబరు-2017 వరకు పొడిగించవలసినదిగాను, అందులకు అగు వ్యయం, కోచ్ ఒక్కొక్కరికి నెలకు రూ.6,000/-లు చొప్పున 15 మంది కోచ్‌లకు, సంవత్సరమునకు అగు వ్యయము రూ.10,80,000/-లు మంజూరు చేయుటకు తగు నిర్ణయం కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.Sports-131379/2015)

11/490- విజయవాడ నగరపాలక సంస్థ నందలి అర్బన్ కమ్యూనిటీ విభాగము నందు ముగ్గురు లైవ్‌లీ హుడ్ స్పెషలిస్టులు, ముగ్గురు జూనియర్ స్పెషలిస్టులు కాంట్రాక్టు పద్దతిన లైవ్‌లీ హుడ్ స్పెషలిస్ట్ గౌరవ వేతనం రూ.20,000/-లు, జూనియర్ స్పెషలిస్ట్ గౌరవ వేతనం రూ.10,000/-లపై 2009 నుండి క్షేత్ర స్థాయి కార్యకలాపములు నిర్వహించుచున్నారు. సదరు వారికి మెప్మా వారి లెటర్ నెం.Rc.617/MEPMA/2014, ది.18-11-2016న ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.151, dt.8-11-2016 ప్రకారం వారి వేతనం పెంపుదల చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రస్తుతం 1 లైవ్‌లీ హుడ్ స్పెషలిస్ట్, 1 జూనియర్ స్పెషలిస్ట్ పని చేయుచున్నారు. ఈ దిగువ చూపిన విధముగా వారి వేతనం పెంపుదల చేయవలసి వున్నది.

| వరుస నెం. | స్పెషలిస్టు & జూనియర్ స్పెషలిస్టు | గౌరవ వేతనం పెంపుదల | | రిమార్కులు |
|---|---|---|---|---|
| | | నుండి | వరకు | |
| 1 | ఎల్. రవి కుమార్ | రూ.20,000/- | రూ.24,000/- | |
| 2 | డి. పావని | రూ.10,000/- | రూ.18,000/- | |

కనుక, పైన పేర్కొనిన మెప్మా వారి ఉత్తర్వులు మరియు G.O.Ms.No.151, ది.8-11-2016 ప్రకారం లైవ్‌లీ హుడ్ స్పెషలిస్టు వేతనం రూ.20,000/-ల నుండి రూ.24,000/-లకు జూనియర్ స్పెషలిస్టు వారి వేతనం రూ.10,000/-ల నుండి రూ.18,000/-లకు పెంపుదల చేయుటకు స్థాయీ సంఘం వారి అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవట్మైనది.

(Rc.U3-137147/2009)

12/491- డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులరు ఆర్‌సి.నెం.9753/2015/J2, తేది.22-12-2015 ప్రకారం **"బడి పిలుస్తోంది - ఉన్నత విద్యా ప్రోగ్రామ్"** లో 8, 9 మరియు10 తరగతులకు సంబంధించిన విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సు నిర్వహించుటకు ఆదేశించియున్నారు. వీరికి బోధించే బోధనా సిబ్బందికి ఒక పీరియడ్‌కు రూ.250/-లు చొప్పున గౌరవ వేతనం, బుక్స్, ఓ.యం.ఆర్ షీట్సు, ప్రశ్నా పత్రములు, డేటా ఎంట్రీ ఖర్చులు, స్కానర్సు మరియు ఇతరముల యొక్క ఖర్చులను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ ద్వారా చెల్లించిన మీదట ప్రభుత్వ బడ్జెట్ నుండి తిరిగి రీయంబర్స్‌మెంటు చేయబడును. డి.యం.ఎ వారి ఆదేశముల ప్రకారం నవంబరు-2016 వరకు రూ.36,70,800/-లు జనరల్ ఫండ్ ద్వారా చెల్లింపులు జరుగగా డి.యం.ఎ వారి నుండి ది.12-9-2016వ తేదీన రూ.31,52,400/-లు చెక్కు రూపములో జనరల్ ఫండ్ నందు జమ చేయడమైనది.

కావున, సదరు పై విషయము స్థాయీ సంఘం వారికి సమాచారం నిమిత్తం ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.K2-115988/2016)

13/492- శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్ వారు ది.23-06-2016న గల అర్జీనందు తన భార్య అయిన శ్రీమతి పి.విజయలక్ష్మి, " Right total Knee Replacement under CSEA with implants – SMITH & NEPHEW-OXINIUM"కు శ్రీకర హాస్పటల్స్, సికింద్రాబాద్ నందు ది.20-12-2015 నుండి ది.24-12-2015 వరకు చికిత్స చేయించుకొని నందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.2,50,650/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.హైదరాబాదు వారు వారి యొక్క లేఖ యల్.డిస్.నెం.23702(1) / MA-A/2016, Dt.06-12-2016 నందు శ్రీమతి పి.విజయలక్ష్మి వైద్య ఖర్చుల క్రింద రూ.1,56,000/-లు శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్ కు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఓ.యం.యస్.నెం.74, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.ఓ.యం.యస్.నెం.403, HM&FW (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,56,000/-లను (ఒక లక్షా యాభై ఆరు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్‌కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. C1-130928/2016 E No 94164)

14/493- శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్ వారు ది.23-06-2016న గల అర్జీనందు తన భార్య అయిన శ్రీమతి పి.విజయలక్ష్మి, "Left total Knee Replacement under CSEA with implants – SMITH & NEPHEW-OXINIUM "కు శ్రీకర హాస్పటల్స్, సికింద్రాబాద్ నందు ది.25-12-2015 నుండి ది.29-12-2015 వరకు చికిత్స చేయించుకొని నందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.2,40,419/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి.హైదరాబాదు వారు వారి యొక్క లేఖ యల్.డిస్.నెం.23703(1) / MA-A/2016, Dt.06-12-2016 నందు శ్రీమతి పి.విజయలక్ష్మి వైద్య ఖర్చుల క్రింద

రూ.1,56,000/-లు శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్ కు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఓ.యం.యస్.నెం.74, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.ఓ.యం.యస్.నెం.403, HM&FW (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఎ.పి. హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,56,000/-లను (ఒక లక్షా యాభై ఆరు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి.రామతీర్థ, సూపరింటెండెంట్‌కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-130929/2016 E No 94162)

15/494- శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.21-09-2016 నుండి ది.21-09-2016 వరకు శంకర కంటి ఆసుపత్రి, గుంటూరు నందు చేరి "Acat023-Phaco with Foldable IOL"కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.15,260/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc. No. 1239/MR/G6II/16, Dt.20-01-2017 నందు శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంటు, వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, HM&FW (K1) డిపార్టుమెంటు,ది.15.3.2005, జి.ఓ.యం.యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.ఓ.యం.యస్.నెం.105, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM&FW (K1) Dept., Dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీమతి యస్.విద్యాదేవి, రిటైర్డు రికార్డు అసిస్టెంటు, నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(C11-148816/2016 E.No-120617/2016)

16/495- శ్రీ యన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.17-08-2016 నుండి ది.19-08-2016 వరకు డా.రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పుటల్, విజయవాడ నందు చేరి "Atherosclerotic Heart disease, unstable Angina, Normal LV Systolic Function, Coronary Angiogra" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.18,585/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc. No. 1010/MR/G7/16, Dt.29-11-2016 నందు శ్రీ యన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంటు, వారికి చెల్లించవలసిన మొత్తము రూ.18,325/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, HM&FW(K1) డిపార్టుమెంటు, ది.15-3-2005, జి.ఓ.యం.యస్.నెం.180, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.ఓ.యం.యస్.నెం.105, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM&FW (K1) Dept., Dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.18,325/-లను (పద్దెనిమిది వేల మూడు వందల ఇరవై ఐదు రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ యన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-142266/2016 E No.110902/2016)

17/496- శ్రీ జి.వేణుగోపాలరాజు, రిటైర్డు బిల్లు కలెక్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.03-09-2016 నుండి ది.06-09-2016 వరకు కృష్ణా గ్యాస్ట్రో లివర్ సెంటర్ మరియు సేజ్ హాస్పటల్, విజయవాడ నందు చేరి "Acute Gastroenteritis" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.12,347/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.1088/MR/G7/16-17, Dt.06-01-2017 నందు శ్రీ జి.వేణుగోపాలరాజు, రిటైర్డు బిల్లు కలెక్టరు, వారికి చెల్లించవలసిన మొత్తము రూ.12,057/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఓ.యం.యస్.నెం.74 HM & FW(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.ఓ.యం. యస్.నెం.180, HM & FW (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, HM&FW(K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., Dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.12,057/-లను (పన్నెండు వేల యాభై ఏడు రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ జి.వేణుగోపాలరాజు, రిటైర్డు బిల్లు కలెక్టరు, నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (C11-142841/2016 E.No-111080/2016)

18/497- శ్రీ పి.అంబేద్కర్ గారు తన అర్జీ నందు వారి తల్లిగారైన శ్రీమతి పి.కన్నమ్మ, ఫ్యామిలీ పెన్షనరు, నగరపాలక సంస్థ వారు ఆంధ్రా హాస్పటల్, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా చేరి "ARDS, Sepsis AKI, Mods, Sepis with Shock Onlnotipes, Terstitial Pneumonitis, Mild Percardial Effusion"కు ది.22-11-2015 నుండి ది.26-11-2015 వరకు ట్రీట్‌మెంటు చేయించుకుంటూ ది.26-11-2015న మరణించినందున, వైద్యము నిమిత్తముగా ఆమెకు ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,31,492/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరక్టర్, మెడికల్ ఎడ్యుకేషను, అమరావతి వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis No.22753(1)/MA-C/2016, Dt.13-12-2016 నందు శ్రీమతి పి.కన్నమ్మ, ఫ్యామిలీ పెన్షనరు, వారి చికిత్సు నిమిత్తముగా చెల్లించదగు మొత్తము రూ.1,00,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, ది డైరక్టర్, మెడికల్ ఎడ్యుకేషను, అమరావతి వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,00,000/-లను (ఒక లక్ష రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీమతి పి. కన్నమ్మ, ఫ్యామిలీ పెన్షనరు, విజయవాడ నగర పాలక సంస్థ వారి కుమారుడైన

శ్రీ పి.అంబేద్కర్ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-133390/2016) (E No.97853/2016)

19/498- శ్రీ పి.భాస్కరరావు, రిటైర్డు పైపులైను ఫిట్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.23-02-2016 నుండి ది.04-03-2016 వరకు హార్టుకేర్ సెంటరు, విజయవాడ నందు చేరి “Caronary Artery Bypass Surgery, CABG”కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.2,08,459/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరక్టర్, మెడికల్ ఎడ్యుకేషను, అమరావతి వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis No.20409 (1)/ MA-C/2016, Dt.21-11-2016 నందు శ్రీ పి.భాస్కరరావు, రిటైర్డు పైపులైను ఫిట్టరు, వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,85,117/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఓ.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.ఓ.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.ఓ.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., Dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, ది డైరక్టర్, మెడికల్ ఎడ్యుకేషను, అమరావతి వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,85,117/-లను (ఒక లక్షా ఎనభై ఐదు వేల నూట పదిహేడు రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ పి.భాస్కరరావు, రిటైర్డు పైపులైను ఫిట్టరు, నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-124285/2016 E No.78789/2016)

20/499- శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.31-03-2016 నుండి ది.23-09-2016 వరకు “CAD Acute Inferior Wall Myocardial Infarction” ట్రీట్‌మెంటు నిమిత్తము హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు అవుట్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.6,801/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.1466/MR/G7/16, తేది.07-02-2017 నందు శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,801/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15-3-2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,801/-లను (ఆరు వేల ఎనిమిది వందల ఒకరూపాయి మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ సిహెచ్. శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతికోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C24-149815/2016)

21/500- విజయవాడ నగరపాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేయుచున్న శ్రీ ముత్యాల అప్పారావు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Fracture of Right Distal Tibia" నిమిత్తం యం.జె. నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ది.22-12-2015 నుండి ది.27-12-2015 వరకు మొత్తం రూ.80,898/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తం రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, విజయవాడ వారికి స్క్రూటినీ నిమిత్తం పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.74 HM&FW(K1) Dept., dt.15-3-2005, G.O.Ms.No.180, HM&FW(K1) Dept., dt.11-5-2006, G.O.Ms.No.105 HM&FW(K1) Dept., dt.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt.14-11-2008 ప్రకారం రూ.22,538/- (ఇరువది రెండు వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) L.Dis.No.20433(1)/MA-C/2016, dt.11-11-2016 ద్వారా తెలియజేసినారు.

కావున, శ్రీ ముత్యాల అప్పారావు, పబ్లిక్ హెల్త్ వర్కరు గారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.22,538/-లు (ఇరువది రెండు వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F4-125741/16)

22/501- విజయవాడ నగరపాలక సంస్థలో పి.హెచ్.వర్కరుగా పనిచేయుచున్న శ్రీమతి షేక్ హుస్సేన్‌బీ తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Fracture both Bones Left Arm" నిమిత్తం ఆంధ్రా హాస్పటల్ నందు ది.1-1-2016 నుండి ది.6-1-2016 వరకు మొత్తం రూ.42,963/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తం రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి స్క్రూటినీ నిమిత్తం పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.74 HM&FW(K1) Dept., dt.15-3-2005, G.O.Ms.No.68 HM&FW(K1) Dept., dt.28-3-2011 ప్రకారం రూ.24,000/-లు (ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) చెల్లించవచ్చునని వారి లేఖ నెం.Rc.482/MR/G6II/16, dt.6-6-2016 ద్వారా తెలియచేసినారు.

కావున, శ్రీమతి షేక్ హుస్సేన్‌బీ, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.6780 గారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.24,000/-లు (ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రియింబర్స్‌మెంట్‌గా చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F4-139411/2016)

23/502- ది.30-09-2016న స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన శ్రీ కె.పి.కె. సంధ్య, సూపరింటెండెంట్ గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ.నెం.యం.సి./004680/యస్.పి/పి-2/2016-2017, Dt.14-02-2017 నందు, ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను

మంజూరు చేయుటకు సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.28,282/-లు చొప్పున పింఛనుదారుడు పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి అనగా ది.01-10-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తము గాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.28,282/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.06-05-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.07-05-2022 నుండి నెలకు రూ.17,499/-లు చొప్పున శ్రీ కె.పి.కె. సంధ్య, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సూపరింటెండెంట్ గారి భార్య అయిన శ్రీమతి పి.వరమ్మ గారికి చెల్లించబడును. వీరు ప్రభుత్వ ఉపాధ్యాయిని అని శ్రీ కె.పి.కె.సంధ్య గారు తన పింఛను ప్రతిపాదనలలో తెలిపిన కారణముగా, శ్రీమతి పి.వరమ్మ గారికి కుటుంబ పింఛను చెల్లించవలసిన సందర్భం ఏర్పడినప్పుడు, కరువుభత్యం (D.R) చెల్లించబడదు.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములు శ్రీ కె.పి.కె. సంధ్య, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన సూపరింటెండెంట్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-100897/2017) (E.No.142359/2017).

24/503- జి.ఓ.యం.యస్. నెం.191, యం.ఎ. & యు.డి.(డి.1) డిపార్టుమెంటు, ది.31-08-2015 ప్రకారము ది.30-06-2016న 60 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ జె.వెంకటేశ్వరరావు, I/c డ్రైవరు గారికి గవర్నమెంటు వారి ఉత్తర్వుల సంఖ్య నెం.51, Dt.08-05-2015న గల 2015 పి.ఆర్.సి. ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC / 004350 / KNA / SP / P-2 / 2016-17, Dt.09-01-2017 నందు, ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిపార్సు చేసినారు.

1) శ్రీ జె.వెంకటేశ్వరరావు, I/c డ్రైవరు గారికి పదవీ విరమణ పింఛను నెలకు రూ.22,435/-లు చొప్పున ది.01-07-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.22,435/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేది నుండి 7 సంవత్సరముల తరువాత, లేదా ది.30-06-2021 వరకు, ఏది ముందయితే అప్పటి వరకు, ఆ తదుపరి ది.01-07-2021 నుండి నెలకు రూ.13,461/-లు చొప్పున శ్రీ జె.వెంకటేశ్వర రావు, i/c డ్రైవరు గారి భార్య అయిన శ్రీమతి జె.సామ్రాజ్యంకు చెల్లించబడును.
4) శ్రీ జె.వెంకటేశ్వరరావు, I/c డ్రైవరు గారు ది.30-06-2014న అప్పటి వరకు అమలులో ఉన్న 58 సంవత్సరాల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు, వారికి పదవీ విరమణ అనంతరము నెలవారీ పింఛను జూలై-2014 నుండి ఆగష్టు-2015 వరకు = 14 నెలలకు చెల్లించబడిన పింఛను మొత్తము రూ.2,80,691/-, D.R. అరియరు రూ.2,935/-లు, PF-రూ.1,60,000/-లు, EL-రూ.3,79,250/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.5,55,374/-లు మొత్తము చెల్లించబడిన పదవీ విరమణ పింఛను లాభములు రూ.13,78,250/-లు మాత్రమే, **కమ్యూటేషను పింఛను లాభములు చెల్లించబడలేదు.**

5) ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.191, MA & UD (D1 Department), Dt.31-08-2015న వయోపరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరముల వయోపరిమితికి పెంపుదల చేసిన కారణముగా, శ్రీ జె.వెంకటేశ్వరరావు, I/c డ్రైవరు గారు ది.01-09-2015న తిరిగి విధులలోనికి Rc.F13-141643/2015, Dt.08-09-2015గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు, వారికి 01-సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయడమైనది, సదరు జి.ఓ. ప్రకారము వారికి 58 సంవత్సరముల వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసినందున, చెల్లించబడిన పింఛను లాభములను, 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేయు సందర్భముగా మంజూరు చేయబడు లాభముల నుండి మినహాయింపు చేయబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ జె.వెంకటేశ్వరరావు, I/c డ్రైవరు గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-154011/2016) (ENo.133030/2016)

25/504- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం. SA No.MC / 004675 / FP / 16-17 / P-2 / 2016-17, Dt.27-01-2017 ప్రకారము ది.06-03-2016న మరణించిన శ్రీ ఎ.సత్యనారాయణ, వాచ్‌మెన్, కోడ్ నెం.3823 గారి భార్య అయిన శ్రీమతి ఎ. కృష్ణకుమారికి కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA No. MC/004675/FP/16-17/ P-2/2016-17, Dt.27-01-2017 ప్రకారము Dt.06-03-2016న మరణించిన శ్రీ ఎ.సత్యనారాయణ, వాచ్‌మెన్ గారి భార్య అయిన శ్రీమతి ఎ.కృష్ణకుమారికి కుటుంబ పింఛను నెలకు రూ.18,035/-లు చొప్పున ది.07-03-2016 నుండి,
2) మరణ పారితోషికము రూ.5,71,326/-లు ఒకే మొత్తము గాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.18,035/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి అనగా ది.07-03-2016 నుండి 7 సంవత్సరములు దాటిన తరువాత లేదా ది.06-03-2023 వరకు, ఆ తదుపరి ది.07-03-2023 నుండి సాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.10,821/-లు చొప్పున శ్రీమతి ఎ.కృష్ణకుమారి గారికి చెల్లించబడును.

కావున, సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీ ఎ.సత్యనారాయణ, వాచ్‌మెన్ గారి భార్య అయిన శ్రీమతి ఎ.కృష్ణకుమారి గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C11-151587/2016) (E.No.138771/2017)

26/505- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/ 4676 / FP / 16-17 / P-2 / 2016-17, Dt.28-01-2017 ప్రకారము ది.27-10-2015న మరణించిన పి.దానయ్య, పైప్‌లైన్ ఫిట్టర్, కోడ్ నెం.4117 గారి భార్య అయిన శ్రీమతి పి.సలోమికి కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము నందు 1వ భాగమును మరియు వారి కుమారుడైన శ్రీ పి.సుధాకర్ కు మరణ పారితోషికము నందు 2వ భాగమును

ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) (i) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA No. MC/004676/FP/16-17/P-2/2016-17, Dt.28-01-2017 ప్రకారము Dt.27-10-2015న మరణించిన పి.దానయ్య, పైప్‌లైన్ ఫిట్టర్ గారి భార్య అయిన శ్రీమతి పి.సలోమికి కుటుంబ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున ది.28-10-2015 నుండి మరియు మరణ పారితోషికము నందు ఒకటవ భాగమును రూ.2,48,872/-లు ఒకే మొత్తముగాను,

ii) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి అనగా ది.28-10-2015 నుండి 7 సంవత్సరములు దాటిన తరువాత లేదా ది.26-10-2022 వరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.27-10-2022 నుండి నెలకు రూ.10,251/-లు చొప్పున శ్రీమతి పి.సలోమి గారికి చెల్లించబడును.

2) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA No. MC/004676/FP/16-17/ P-2/2016-17, Dt.28-01-2017 ప్రకారము మరణ పారితోషికము నందు 2 వ భాగమును మరణించిన పి.దానయ్య, పైప్ లైన్ ఫిట్టర్ గారి కుమారుడైన శ్రీ పి. సుధాకర్‌కు రూ.2,48,872/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు కుటుంబ పింఛను లాభములను పి.దానయ్య, పైప్‌లైన్ ఫిట్టర్ గారి భార్య అయిన శ్రీమతి పి.సలోమి గారికి మరియు వారి కుమారుడైన శ్రీ పి.సుధాకర్‌కు మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-122015/2016, E.No.137675/2017)

27/506- ది.30-09-2016న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ కె. జయరావు, రిటైర్డు వాచ్‌మన్ గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ.నెం.యం.సి./004682/యస్.పి/పి-2/2016-2017, Dt.14-02-2017 నందు, ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.18,550/-లు చొప్పున పింఛనుదారుడు పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి అనగా ది.01-10-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,05,177/-లు ఒకే మొత్తము గాను,
3) శ్రీ కె. జయరావు, రిటైర్డు వాచ్‌మన్‌గారు తనకు పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయవలసినదిగా కోరుచూ, సమర్పించిన పింఛను ప్రతిపాదనలందు (A) తన భార్య అయిన శ్రీమతి కె.సుశీల గారు తాను ఉద్యోగ విరమణ చేయు నాటికే మరణించినట్లుగాను, (B) తనకు సంతానము ఎవ్వరూ లేరనియూ తెలిపిన కారణముగాను, (C) ది.06-08-1991న స్వయముగా ధృవీకరించి, సమర్పించిన కుటుంబ సభ్యుల జాబితా ఆధారముగాను, మరియు (D) 1995-96 ఆర్థిక సంవత్సరములో తన కుటుంబ సభ్యులతో కలిసి L.T.C. పై పుట్టపర్తి దర్శించు (వెళ్లు) సందర్భములో సమర్పించిన కుటుంబ సభ్యుల జాబితా ఆధారముగాను [(C) మరియు (D)-సర్వీసు రిజిష్టరు నందు

ధృవీకరించినందున] శ్రీ కె. జయరావు, రిటైర్డు వాచ్‌మన్ గారి తదనంతరం కుటుంబ పింఛను చెల్లించుటకు (మంజూరు చేయుటకు) అర్హత / అవకాశము లేదు.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములు శ్రీ కె. జయరావు, రిటైర్డు వాచ్‌మన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-146286/2016) (ENo.141460/2017).

28/507- ది.30-09-2016న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ కె. జీవరత్నం, రిటైర్డు ఫౌంటెన్ క్లీనరు గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ.నెం.యం.సి. /004681/ యస్.పి/పి-2/2016-2017, Dt.14-02-2017 నందు, ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరుచేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,580/-లు చొప్పున పింఛనుదారుడు పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి అనగా ది.01-10-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,44,332/-లు ఒకే మొత్తము గాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.19,580/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.24-09-2022 వరకు ఇందు ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.25-09-2022 నుండి నెలకు రూ.11,748/-లు చొప్పున శ్రీ కె. జీవరత్నం, రిటైర్డు ఫౌంటెను క్లీనరు గారి భార్య అయిన శ్రీమతి కె.రోజ్ బాయి(Smt K.Rose Bai) కు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ కె. జీవరత్నం, రిటైర్డు ఫౌంటెన్ క్లీనరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-146238/2016) (ENo.141461/2017).

29/508- ది.31-05-2012న వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసిన శ్రీ పి.ఎ. రహీమ్, అసిస్టెంట్ ఇంజనీరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/00436/SP/P2/2016-17, తేది: 21-02-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) కమ్యూటేషను వాల్యూ రూ.5,88,985/-లు ఒకే మొత్తముగాను,
2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ, లేదా కమ్యూటేషను వాల్యూ నిర్ణయించబడిన తేది నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.14,975/-ల నుండి నెలకు రూ.5,990/-లు మినహాయింపు చేసి మిగిలిన రూ.8,985/-లు చెల్లించబడును.

కావున, పైన తెలిపిన విధంగా శ్రీ పి.ఎ . రహీమ్ , రిటైర్డు అసిస్టెంట్ ఇంజనీరుకు కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ, ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-159540/2015) (E.No.32987/2015)

30/509- ది.30-6-2016న రిటైర్ అయిన శ్రీ ముత్యాల అప్పారావు, కోడ్ నెం.2381, రిటైర్డ్ పి.హెచ్.వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.No.SA.No.MC/004654/SP/P-2/2016-17, dt.01-10-2016 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,580/-లు చొప్పున ది.30-6-2016 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,24,020/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.19,580/- చొప్పున పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-6-2021 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.1-7-2021 నుండి నెలకు రూ.11,748/- చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ ముత్యాల అప్పారావు, కోడ్ నెం.2381, రిటైర్డ్ పి.హెచ్.వర్కరునకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-130861/2016)

31/510- ది.2-12-2014న మెడికల్ ఇన్వాలిడేషన్‌పై రిటైర్ అయిన శ్రీ కటారి దుర్గారావు, కోడ్ నెం.4448, పి.హెచ్.వర్కరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.No.SA.No.MC/004657/SP/P-2/2016-17, dt.30-1-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.11,120/-లు చొప్పున ది.28-12-2014 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.3,99,648/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.11,120/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.9-6-2029 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.10-6-2029 నుండి నెలకు రూ.9,174/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ కె.దుర్గారావు, కోడ్ నెం.4448, మెడికల్ ఇన్వాలిడేషన్‌పై రిటైర్ అయిన పి.హెచ్.వర్కరునకు మంజూరు చేయుటకు గాను, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F4-140423/2016)

32/511- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు ఆర్.ఓ.సి.నెం.11140/2016/B3-01, తేది.17-02-2017 ననుసరించి SC-SP సబ్-ప్లాన్ క్రింద వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకుగాను రూ.1840.00 లక్షలకు పరిపాలనా అనుమతి మంజూరు చేసినారు.

అందు నుండి విజయవాడ తూర్పు నియోజక వర్గం నందు రూ.564.51 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టుటకు సంకల్పించి ప్రస్తుతము పని ప్రారంభించుటకు అనువుగా ఉన్న ఈ క్రింది పేర్కొనబడిన 11 పనులకు 2016-17

SSR రేట్లతో రూ.274.61 లక్షలతో అంచనాలు రూపొందించబడినవి.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs.in Lakhs |
|---|---|---|
| 1 | Providing CC road to Krishna Nagar Approach road in 10th division. Rc.EE.3-103178/17 | 13.85 |
| 2 | Providing RCC pre-cast slabs over out-fall drain on back side of NSM school in 12th division. Rc.E.E.-3-103173/17. | 12.54 |
| 3 | Construction of CC drains to Pakeergudem main road from Valluri Poornachandra Rao Road Junction to Greenlands hotel in 13th division. Rc.EE-3-103186/17. | 18.25 |
| 4 | Providing CC roads to Cross roads and BT road to Pakeergudem Main road in 13th division. Rc.E.E.-3-103187/17. | 18.89 |
| 5 | Providing BT road with Hot mix process to Pakeergudem Main road in 13th division. | 13.50 |
| 6 | Providing CC road to Ashramam road in 7th division. Rc.EE.-3-105687/17. | 16.00 |
| 7 | Providing CC road and Drains to John Street in 18th division. Rc.EE.-3-105711/17. | 13.40 |
| 8 | Providing CC road connecting to Harijanawada road from ESI junction to Christurajapuram Main Road in 2nd division. Rc.E.E.-3-103123/17. | 28.08 |
| 9 | Providing BT with Hot Mix Process to Pakeergudem Main Road upto Green Lands Hotel in 13th division. Rc.EE.3-105652/17. | 45.62 |
| 10 | Providing CC road and CC drains to balance Roads of Gandhi Colony in Ramalingeswara Nagar in 14th Division. Rc.EE3-105698/17. | 45.33 |
| 11 | Providing BT Road with Hot Mix process to Tarakarama Katta Down Road in 14th, 15th and 16th divisions. Rc.EE3-105703/17. | 49.15 |
| | **Total :** | **274.61** |

ప్రజా సౌలభ్యం దృష్ట్యా పై పట్టికలోని పనులకు స్థాయీ సంఘం వారి ముందస్తు అనుమతికి లోబడి టెండర్లు పిలవడమైనది.

కావున, ఈ విధముగా టెండర్లు పిలిచిన ఆఫీసు వారి చర్యను ర్యాటిఫై చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE.3 - 103178 / 2017)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.10-3-2017_శుక్రవారం సాయంత్రం గం.4.30 ని.లకు జరుగు**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి**
**అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

33/512- శ్రీ గోగుల రమణారావు గారు డిప్యూటీ మేయరు గారు అర్జీ నెం.పేషి.16/17-12-2016 దేవినగర్ ప్రజల సౌకర్యార్థము 8వ క్రాస్ రోడ్డును తారు రోడ్డు వేయుటకు కోరియున్నారు.

53వ డివిజన్ నందలి దేవినగర్ 8వ క్రాస్ రోడ్డునకు తారు రోడ్డు వేయుటకు రూ.40.00 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి. M/s.Trendset Builders వారు సదరు రోడ్డు నిర్మాణమునకు కంట్రిబ్యూషన్‌గా రూ.10.00 లక్షలు చెల్లించినారు.

కావున, "53వ డివిజన్ నందలి దేవినగర్ 8వ క్రాస్ రోడ్డునకు తారు రోడ్డు వేయుటకు" రూ.40.00 లక్షలు పరిపాలన ఆమోదము కొరకు మరియు మిగిలిన రూ.30.00 లక్షలు కార్పోరేషన్ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ11-106269/2017)

34/513- విజయవాడ నగరపాలక సంస్థ యు.సి.డి. విభాగము ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి రూప కల్పనలో భాగంగా షెడ్యూలు కులమునకు సంబంధించిన నిరుద్యోగ యువత అయిన శ్రీ డి.సువర్ణరాజు మరియు నలుగురు ఇతరులను దళిత స్వావలంబన కామన్ ఇంట్రస్ట్ గ్రూప్ (CIG) గా ఏర్పాటు చేయబడి వారికి ఉపాధి నిమిత్తము మరియు వ్యాపారము నిర్వహించుకొను నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ వారి ద్వారా యస్.సి. కేటగిరి క్రింద షాప్‌ను అద్దె ప్రాతిపదికన గ్రూపునకు కేటాయించవలసినదిగా కోరియున్నారు.

అందుపై ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్స్ ప్రక్కన నిర్మించబడిన షాపు ప్లింత్ ఏరియా 320 Sq.ft. ను శ్రీ డి.సువర్ణ రాజు మరియు 4 గురు ఇతరులను దళిత స్వావలంబన కామన్ ఇంట్రస్ట్ గ్రూప్ (CIG) నకు యస్.సి. కేటగిరి క్రింద అద్దె ప్రాతిపదికన కేటాయించడమైనది. సదరు షాపునకు గుడ్‌విల్‌గా రూ.4,78,260/-లు మరియు ప్రతి నెలా అద్దె రూ.800/-లు నిర్ణయించుటకు ఎస్టేట్ అధికారి గారు ప్రతిపాదించినారు.

కావున, సదరు షాపునకు దళిత స్వావలంబన కామన్ ఇంట్రస్ట్ గ్రూప్ (CIG) వారికి అద్దె ప్రాతిపదికన గుడ్‌విల్ రూ.4,78,260/-లుగా మరియు నెలకు అద్దె రూ.800/-లుగా ఖరారు చేయుచూ స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.U3-152314/2016)

35/514- విజయవాడ నగర పరిధిలోని గవర్నరు పేట **21వ డివిజన్** నందు గల నగరపాలక సంస్థ యొక్క **వెలిదెండ్ల హనుమంతరాయ కాంప్లెక్సు (V.H.R.)** నందు మూడు ప్రాంగణములు అనగా 2568 చ.అ.లు విస్తీర్ణము గల 1FW, 2378 చ.అ.ల విస్తీర్ణము గల 2FW మరియు 2401 చ.అ.ల విస్తీర్ణము గల 2FSల ప్రాంగణములను మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుటకు టెండర్లను ఆహ్వానించుటకు ది.16-02-2017 గల టెండరు నోటీసును జారీచేసి, ది.17-02-2017న ఆంధ్రప్రభ దినపత్రిక సిటి ఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.27-02-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

వెలిదెండ్ల హనుమంతరాయ కాంప్లెక్సు (V.H.R.) నందలి మూడు ప్రాంగణములకు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించబడిన వాటి వివరములు ఈ క్రింది తెలియచేయబడిన పట్టిక నందు వివరించటమైనది.

| వ. నెం. | ప్రాంగణము నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్‌విల్ (అప్‌సెట్ వాల్యూ) రూ. | సీల్డు టెండరులో కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన ధరావత్తు (E.M.D) రూ. | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 1FW | మావూరి వెంకట పద్మావతి | 38,09,220 | 38,10,000 | 9,60,305 | 2,01,802 |
| 2 | | చందన మోహన రావు | | 38,09,500 | 9,52,305 | |
| 3 | 2FW | మావూరి వెంకట రమణ | 35,28,120 | 35,29,000 | 8,90,030 | 1,86,871 |
| 4 | | మావూరి రాజేశ్వరి | | 35,28,500 | 8,82,030 | |
| | 2FS | -- | 35,66,040 | -- | -- | 1,88,679 |

పై పట్టిక నందు తెలియజేయబడిన ప్రకారము, ప్రాంగణము 2FSనకు టెండర్లు దాఖలు చేయలేదు, మరియు ప్రాంగణము 1FWనకు ఇద్దరు టెండరులు దాఖలు చేసినారు, 2FW లకు ఇద్దరు టెండరులు దాఖలు చేసినారు, పై తెలిపిన నలుగురు టెండరుదారులు బహిరంగ వేలము నందు పాల్గొనలేదు.

సదరు టెండరు ప్రక్రియలో ప్రాంగణము నెం.1FWనకు శ్రీమతి మావూరి వెంకట పద్మావతి గారు టెండరు నందు రూ.38,10,000/-లను కోట్ చేసినందున, హెచ్చు టెండరుదారురాలుగా గుర్తించటమైనది. టెండరు షరతుల ప్రకారము, హెచ్చు టెండరుదారురాలు కోట్ చేసిన మొత్తములో EMD తో కలిపి 50% చెల్లించవలసియున్నది. శ్రీమతి మావూరి వెంకట పద్మావతి గారు రూ.19,12,610/-లను డిమాండ్ డ్రాఫ్ట్‌ల ద్వారా చెల్లించినారు. కావున, సదరు ప్రాంగణమును నెలసరి అద్దె రూ.2,01,802/-లు మరియు అమలులో గల సర్వీస్ టాక్సు (15%) తో కలిపి చెల్లించు పద్ధతిపై లీజుకు కేటాయించవచ్చును.

ప్రాంగణము నెం.2FWనకు శ్రీ మావూరి వెంకట రమణ గారు టెండరు నందు రూ.35,29,000/-లను కోట్ చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది. టెండరు షరతుల ప్రకారము, హెచ్చు టెండరుదారు కోట్ చేసిన మొత్తములో EMDతో కలిపి 50% చెల్లించవలసియున్నది. శ్రీ మావూరి వెంకట రమణ గారు రూ.17,72,060/-లను డిమాండ్ డ్రాఫ్ట్‌ల ద్వారా చెల్లించినారు. కావున, సదరు ప్రాంగణమును నెలసరి అద్దె రూ.1,86,871/-లు మరియు అమలులో గల సర్వీస్ టాక్సు (15%) తో కలిపి చెల్లించు పద్ధతిపై లీజుకు కేటాయించవచ్చును.

పైన తెలియజేయబడిన టెండరుదారులు టెండర్లలో కోట్ చేసిన మొత్తములో 50% పైబడి చెల్లించియున్నారు. కావున, వారిరువురు టెండర్లను ఆమోదించుటకును, 1FW ప్రాంగణముపై మిగిలిన బ్యాలెన్సు గుడ్‌విల్ రూ.18,97,390/-లు మరియు 2FW ప్రాంగణముపై మిగిలిన బ్యాలెన్సు గుడ్‌విల్ రూ.17,56,940/-లు చెల్లించిన తదుపరి సదరు రెండు ప్రాంగణములను మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N3-109201/2017)

36/515- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **కబేళా (స్లాటర్ హౌస్)** లీజు కాలపరిమితి ది.17-06-2016వ తేదితో ముగిసినందున, ఒక సంవత్సర కాలముపాటు లీజుకు యిచ్చుటకుగాను ఆఫీసు వారు కనీస గుడ్‌విల్ (అప్‌సెట్ వాల్యూ) రూ.18,50,673/-లుగా నిర్ణయించి ది.06-06-2016, ది.19-08-2016 రెండు పర్యాయములు టెండరు నోటీసులను జారీచేసి, దినపత్రికలందు ప్రచురించి టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించుటకు టెండర్లను ఆహ్వానించటమైనది. పైన తెలియజేయబడిన టెండరు నోటీసులకు స్పందించి టెండరు కం బహిరంగ వేలములో ఎవ్వరు పాల్గొనలేదు. గతములో కబేళాలోని వధించిన జంతువుల యొక్క వ్యర్ధములను వెంటనే తొలగించుటకు ప్రజారోగ్య విభాగము నందలి అధికారి సమక్షములో కొంత మంది తాత్కాలిక సిబ్బంది పనిచేయుచూ ఉండేవారు, వారి యొక్క జీతభత్యములు నగరపాలక సంస్థయే చెల్లింపు జరిపేది.

శ్రీ కె.ప్రసాద్ గారు ది.10-11-2016 నాటి లేఖ ద్వారా కబేళాకు గతములో చాలా సార్లు టెండర్లు పిలిచిననూ ఎవ్వరు పాల్గొనలేదనియూ, గతములో గల నిబంధనల ప్రకారము తనకు సంవత్సరమునకు లీజు రూ.16,50,000/-లకు కబేళాలో జంతు వధల ఫీజులు వసూలు చేసుకొనుటకు టెండరును ఇప్పించవలసినదిగా కోరినారు.

ఇందుపై, విజయవాడ నగరపాలక సంస్థ ఆదాయ వనరులను పెంపుదల చేసుకొను నిమిత్తము, సదరు కబేళాను పైన తెలియజేయబడిన శ్రీ కె.ప్రసాద్ గారికి ఒక సంవత్సరమునకు అద్దె రూ.16,50,000/-లు, సదరు అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారము అనగా 2.26 % చొప్పున ఆదాయపు పన్నుతో కలిపి చెల్లించు పద్ధతిపై లీజుకు యిచ్చు విషయమును మరియు కబేళా నందు జంతువధ వ్యర్ధములను తొలగించు పనిని నగరపాలక సంస్థ తాత్కాలిక సిబ్బందిచే చేపట్టుటకు, సదరు సిబ్బంది యొక్క జీతభత్యములు నగరపాలక సంస్థచే చెల్లించు విషయములో నిర్ణయము కొరకు లేక VAS గారి పర్యవేక్షణలో లీజుదారుడు జంతువధ వ్యర్ధములను తన సొంత సిబ్బందిచే తొలగించు పనిని చేపట్టు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-111007/2014).

37/516- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1లో గల 26వ డివిజన్ యందు నీలిమా థియేటర్ వద్ద యున్న క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ యొక్క కాంపౌండ్ వాల్ దెబ్బతిని కూలిపోయినది. ఆ స్థానములో కొత్త గోడ నిర్మాణమునకు అంచనాలను రూపొందించాల్సినదిగా ఉన్నతాధికారులు ఆదేశించియున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు "26వ డివిజన్‌లోని నీలిమా థియేటర్ వద్ద యున్న క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ యొక్క కాంపౌండ్ వాల్‌ను పున:నిర్మించుటకు" వర్కు రూ.26.46 లక్షలతో 2015-16 ఎస్.ఎస్.ఆర్. రేట్ల ప్రకారము అంచనాలు తయారు చేయుట జరిగినది.

సదరు పనికి సంబంధించిన అంచనాలు రూ.26.46 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు పాలనాపరమైన ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.E6-156431/2016)

38/517- విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో సెక్షన్ నందు వెహికల్స్‌కు పంచర్లు వేయుటకు 10 మంది సభ్యులు గల CMEY గ్రూపు అయిన (శ్రీ సాయి యువజన సంఘం) వారు 12/2007 సం.ము నుండి పనిచేయుచున్నారు. సదరు గ్రూపు వారికి, యితర CMEY గ్రూపుల వారికి జీతముల చెల్లింపులు జరుపుచున్నట్లుగానే వీరికి చెల్లింపు

జరుగుచున్నది. కావున, వీరి యొక్క సేవలు అవసరమగుచున్నందున అధికారుల సూచన మేరకు మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు వేతనాలు చెల్లించుటకు ఈ క్రింది విధంగా అంచనాలు తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు | నెలకు నిర్ణయించబడిన వేతనం (రూ.లలో) | అంచనా మొత్తము (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | హెల్పర్లు (10) | 10 x 12 నెలలు = 120 పని నెలలు | 11,000.00 | 13,20,000-00 |
| Add: ESI @ 4.75% | | | | 62,700-00 |
| Add: Provident Fund @ 13.36% | | | | 1,76,352-00 |
| Add: Service Tax @ 14.5% | | | | 1,91,400-00 |
| మొత్తము | | | | 17,50,452-00 |
| లేక మొత్తము | | | | 17,60,000.00 |

కావున, సదరు పైన పేర్కొనబడిన విధముగా " శ్రీ సాయి యువజన సంఘం " CMEY గ్రూపునకు ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు వీరి యొక్క సేవలు వినియోగించుకొనుటకుగాను మరియు జీతములు చెల్లించుటకు తయారు చేసిన అంచనాల విలువ రూ.17,60,000/-లు మంజూరు కొరకు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.V2-107193 / 2017)

39/518- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో, మెకానిక్స్ సెక్షన్ నందు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న మెకానిక్స్, హెల్పర్స్ యొక్క కాల పరిమితి ది.31-03-2017వ తేదీన ముగియుచున్నది. కావున, ప్రస్తుతం 120కి పైగా వాహనములు నడచుచున్నవి. అందులో పారిశుద్ధ్య వాహనములు 24 గంటలు నడచుచున్నవి. ఈ వాహనములు ఎక్కువగా చెత్త తరలించుట వలన వాటికి రోజు వారి మరమ్మత్తులు మరియు పంచర్లు ఎక్కువగా జరుగుట వలన మరియు నగర పరిధిలో ఎక్కడైన ఎప్పుడైనా మరమ్మత్తులకు గురి అవ్వడం వలన వాటికి మరమ్మత్తులు చేయుటకు మెకానిక్స్, హెల్పర్సు ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతిపై 22 మందిని వినియోగించుట జరుగుచున్నది. కావున, అధికారుల యొక్క ఆదేశముల మేరకు ఈ 22 మంది సిబ్బందిని మరియొక సంవత్సరకాలంపాటు అనగా ది.01-04-2017 నుండి ది.31-03-2018వ తేదీ వరకు వినియోగించుకొనుటకు, వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన అంచనాలను ఈ క్రింది విధంగా పొందుపర్చబడినది:

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు | రోజునకు / నెలకు నిర్ణయించబడిన వేతనం (రూ.లలో) | అంచనా మొత్తము (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | మెకానిక్స్ (17) | 17 x 475 రోజులు = 6,205 పని దినములు | 475/- | 29,47,375-00 |
| 2 | హెల్పర్స్ (5) | 5 x 12 నెలలు = 60 పని నెలలు | 11,000/- ఒక నెలకు, ఒక్కొక్కరికి | 6,60,000-00 |
| | | | | 36,07,375.00 |
| Add: ESI @ 4.75% | | | | 1,71,350-00 |
| Add: Provident Fund @ 13.36% | | | | 4,81,945-00 |
| Add: Service Tax @ 14.5% | | | | 5,23,069-00 |
| మొత్తము | | | | 47,83,739-00 |
| లేక మొత్తము | | | | 47,85,000.00 |

కావున, పైన పేర్కొనబడిన విధముగా ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు వెహికల్ డిపో మెకానిక్స్ సెక్షన్ నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనాల అంచనాలను తయారు చేయగా, సుమారుగా రూ.47.85 లక్షల వ్యయం అగును. వారి సర్వీసుల నిర్వహణకు అగు వ్యయం రూ.47.85 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V2-107184 / 2017)

40/519 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సర్కిల్-I ఏరియాలోని ఘంటశాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానీపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, రాజీవ్‌గాంధీ యం.సి.వి. హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, గాంధీజీ మినీ క్లాత్ మార్కెట్, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్** నందలి ఈ దిగువ తెలిపిన విధముగా షాపుల లీజు కాలములు పూర్తి అయినందున మరియు సదరు షాపుల లీజుకాలములు 25 సంవత్సరముల లోపున ఉన్నవి. (షాపుల వారి జాబితా జతపరచడమైనది)

| S. No. | Name of the Complex | Total No. of Shops to be renewed | Shopwise No. of Spells has to be renewed | | Total Difference amount arise of the renewal per month Rs. |
|---|---|---|---|---|---|
| | | | No. of Shops | No. of Spells | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | Ghantasala Venkateswara Rao Commercial Complex | 2 | 2 | 1 | 205 |
| 2 | Bhavanipuram M.C. Shopping Complex | 5 | 5 | 1 | 794 |
| 3 | Rajeev Gandhi MCV Wholesale Vegetable Market | 39 | 39 | 1 | 22,473 |
| 4 | Kaleswara Rao M.C.General Market Shopping Complex | 27 | 26 | 1 | 24,727 |
| | | | 1 | 2 | 1,686 |
| 5 | Kakaraparthi Bhavannarayana Commercial Complex | 8 | 8 | 1 | 8,664 |
| 6 | Gandhiji Mini Cloth Market | 21 | 21 | 1 | 13,818 |
| 7 | Ramgopal Satram Stalls | 1 | 1 | 1 | 498 |
| 8 | Hanumantharaya Fish Market | 4 | 4 | 1 | 1,418 |
| 9 | New Kaleswara Rao General Market | 321 | 17 | 1 | 7,402 |
| | | | 6 | 2 | 4,653 |
| | | | 298 | 3 | 42,624 |
| **TOTAL** | | **428** | | | **1,28,962** |

అందువలన, ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-02-2015 ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు (షాపుల లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది)

రెన్యూవల్ చేయవలసియున్నది. సదరు షాపులకు ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3% పెంపుదలచేసి, నెలసరి అద్దెపై అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవాపన్ను / భవిష్యత్‌లో ప్రభుత్వము వారు నిర్ణయించు రేట్ల ప్రకారము యితర పన్నులతో కలిపి లీజుదారులు అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలము వరకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N1-159374/2016)

(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.460, తేది: 08-02-2017 నందు రికార్డుల పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది)

41/520 - విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సర్కిల్-I ఏరియాలోని ఘంటశాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానీపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, లాల్ బహదూర్ శాస్త్రి యం.సి. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, పాదుర్తి సుందరమ్మ హై స్కూల్ షాపింగ్ కాంప్లెక్సు, చిట్టినగర్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్సు, చిట్టినగర్ కమర్షియల్ కాంప్లెక్సు-2, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్, హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ క్యాంటీన్, కె.బి.యన్ కాంప్లెక్సు దగ్గర గల డ్వాక్వా బజార్ స్టాల్, గాంధీజీ మిని క్లాత్ మార్కెట్** నందలి కొన్ని షాపులు లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల లీజుకాలము 25 సంవత్సరముల లోపున ఉన్నవి.

ది కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి లేఖ Roc.No.1148/2015/J1, dt.11-02-2015 ననుసరించి పైన తెలియజేయబడిన కాంప్లెక్సుల నందలి షాపుల లీజు రెన్యూవల్ చేయవలసియున్నది.

సదరు ప్రతిపాదనలపై స్థాయీ సంఘము వారు "స్థాయీ సంఘము వారి పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది" అని తీర్మానము నెం.7/125, ది.27-06-2016 ద్వారా తీర్మానము ఆమోదించినారు.

తదుపరి, విజయవాడ నగరములో కృష్ణా పుష్కరములు-2016 సందర్భముగా రోడ్ల వెడల్పుచేయు సమయమున, కనకదుర్గా ఫ్లై ఓవర్ నిర్మాణము కొరకు కొన్ని కాంప్లెక్సులు మరియు కొన్ని షాపులు తొలగించినారు. తొలగించిన షాపులను తీసి, మిగిలిన షాపులకు (షాపుల యొక్క లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది) అనగా ప్రస్తుతము వ్యాపారము జరుగుచున్న షాపులకు గల ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంపుదలచేసి, లీజుదారులు అద్దెతోపాటు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సేవా పన్ను / భవిష్యత్‌లో ప్రభుత్వము వారు నిర్ణయించిన రేట్ల ప్రకారము యితర పన్నులతో కలిపి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N1-127850/2016)

(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.461, తేది: 08-02-2017 నందు రికార్డుల పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది)

42/521- విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో నందు పనిచేయుచున్న శ్రీ బి.ప్రసాదరావు, హెల్పరు గారి భార్య అయిన శ్రీమతి బి.దుర్గాదేవి గారికి ది.01-07-2016 నుండి ది.06-07-2016 వరకు ఆంధ్రా హాస్పిటల్స్, విజయవాడలో “Underwent Laparoscropic Cholecystecomy undergone surgery“ నకు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.69,899/-లను రీయింబర్సుమెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతోపాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ L.Dis.No.24332(1)/MA-A/2016, Dt.16-12-2016 నందు శ్రీ బి. ప్రసాద రావు, హెల్పర్ గారి భార్య అయిన శ్రీమతి బి.దుర్గాదేవి వారికి చెల్లించవలసిన మొత్తము రూ.33,770/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.ఓ.యం.యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.ఓ.యం.యస్.నెం.105, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.09-04-2007 మరియు G.O.Ms. No.397 HM&FW (K1) Dept., Dt:14-11-2008 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, ది డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.33,770/-లను (ముప్పై మూడు వేల ఏడు వందల డెబ్బై రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ బి.ప్రసాద రావు, హెల్పర్, నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.V2-134566/2016)

43/522- ది.31-12-2014న అసిస్టెంట్ ఇంజనీరుగా స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన శ్రీమతి సి.హెచ్. గాయత్రి గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ.నెం.యం.సి./004671/ యస్.పి/పి-2/2016-2017, Dt.29-12-2016, Superintending Engineer, Public Health Circle, Rajamahendravaram వారి Endt.No.1191 M / PH / EC-2 / 2017, తేది: 10-02-2017, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన Circular Memo No.20928/264/PSC/2008, Dt.18-12-2008 ల ప్రకారము, ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) శ్రీమతి సి.హెచ్. గాయత్రి, రిటైర్డు అసిస్టెంట్ ఇంజనీరు గారికి స్వచ్ఛంద పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,929/-లు చొప్పున పింఛనుదారు పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి అనగా ది.01-01-2015 నుండి,
2) స్వచ్ఛంద పదవీ విరమణ పారితోషికము రూ.6,44,325/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.17,929/-లు చొప్పున పింఛనుదారు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.25-05-2035 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటి వరకు, లేదా ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.26-05-2035 నుండి నెలకు రూ.14,199/-లు చొప్పున శ్రీమతి సి.హెచ్. గాయత్రి, రిటైర్డు అసిస్టెంట్ ఇంజనీరు గారి భర్త అయిన శ్రీ యన్.వి.యస్. ప్రసాద్ కు చెల్లించబడును. వీరు ఉద్యోగి అని శ్రీమతి సి.హెచ్.గాయత్రి తన పింఛను ప్రతిపాదనలలో తెలిపిన కారణముగా, శ్రీ యన్.వి.యస్. ప్రసాద్ గారికి కుటుంబ పింఛను చెల్లించవలసిన సంధర్భము ఏర్పడినప్పుడు **<u>కరువు భత్యము (D.R) చెల్లించబడదు.</u>**

కావున, సదరు స్వచ్ఛంద పదవీ విరమణ పింఛను లాభములను శ్రీమతి సి.హెచ్. గాయత్రి, అసిస్టెంట్ ఇంజనీరు గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-154143/2015) (ENo.128086/2016).

44/523- ది.29-02-2016న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ వై. సాంబశివరావు, చైన్‌మాన్ గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ.నెం.యం.సి./004685/యస్.పి/పి-2/2016-17, Dt.21-02-2017 నందు ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.15,100/-లు చొప్పున పింఛనుదారుడు పదవీ విరమణ చేసిన మరుసటి తేదీ నుండి అనగా ది.01-03-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.5,74,020/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.15,100/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.03-02-2021 వరకు ఇందు ఏది ముందయితే అప్పటి వరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.04-02-2021 నుండి నెలకు రూ.9,966/-లు చొప్పున శ్రీ వై. సాంబశివరావు, రిటైర్డు చైన్‌మాన్ గారి వారసులలో అర్హత కలిగిన వారికి చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ వై. సాంబశివరావు, రిటైర్డు చైన్‌మాన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-116923/2016) (E.No.142808/2017).

45/524- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004686/DCRG/P-2/2016-17, తేది.21-02-2017గా గల లేఖల నందు ది.11-08-2015న మరణించిన షేక్ సలీమ్, చైన్‌మాన్, కోడ్ నెం.3677 గారి భార్య అయిన శ్రీమతి షేక్ ఫాతిమున్నీసాకు కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము నందు 1వ భాగమును మరియు వారి కుమారులైన శ్రీ షేక్ మహబూబ్ సుభాని మరియు శ్రీ షేక్ ఆరిఫ్‌లకు మరణ పారితోషికము నందు 2వ మరియు 3వ భాగములను ఈ దిగువ తెలిపిన విధముగా 2015 P.R.C. ప్రకారము మంజూరు చేయుటకు, సిఫార్సు చేసినారు:

1) i) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం యస్.ఎ. నెం.యం.సి.004686 / డి.సి.ఆర్.జి./పి.2/2016-17, Dt.21-02-2017 ప్రకారము ది.11-08-2015న మరణించిన షేక్ సలీమ్, చైన్‌మాన్ గారి భార్య అయిన శ్రీమతి షేక్ ఫాతిమున్నీసా గారికి కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున ది.12-08-2015 నుండి మరియు మరణ పారితోషికము నందు ఒకటవ భాగమును రూ.1,70,748/-లు ఒకే మొత్తముగాను,
ii) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి అనగా ది.12-08-2015 నుండి 7 సంవత్సరములు దాటిన తరువాత, లేదా ది.11-08-2022 వరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.9,702/-లు చొప్పున ది.10-08-2022 నుండి శ్రీమతి షేక్ ఫాతిమున్నీసా గారికి చెల్లించబడును.

2) (A) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/.004686/DCRG/P-2/2016-17, Dt.21-02-2017 నందు మరణ పారితోషికము నందు 2వ భాగమును మరణించిన షేక్ సలీమ్ గారి కుమారుడైన శ్రీ షేక్ మహబూబ్ సుభానికు రూ.1,70,747/-లు ఒకే మొత్తముగాను,
(B) మరణ పారితోషికము నందు 3వ భాగమును, మరణించిన షేక్ సలీమ్, చైన్‌మాన్ గారి కుమారుడైన శ్రీ షేక్ ఆరిఫ్‌నకు రూ.1,70,748/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు కుటుంబ పింఛను లాభములను మరణించిన షేక్ సలీమ్, చైన్‌మాన్ గారి భార్య అయిన శ్రీమతి షేక్ ఫాతిమున్నీసా గారికి, మరియు వారి కుమారులైన శ్రీ షేక్ మహబూబ్ సుభాని మరియు శ్రీ షేక్ ఆరిఫ్‌లకు మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-149424/2016) (E.No.142667/2017).

46/525- ది.30-06-2015న వయోపరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ యస్.దావీదు, వాచ్‌మాన్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA No.MC/004490/SP/P-2/2016-17, Dt.21-02-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 పి.ఆర్.సి. ప్రకారం పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) a) ప్రస్తుతము 2015 పి.ఆర్.సి. ప్రకారము సవరించిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.16,762/-లు చొప్పున పింఛనుదారుకు 2015 పి.ఆర్.సి. నిబంధనల మేరకు ది.01-07-2015 నుండి, మరియు పదవీ విరమణ పారితోషికము రూ.6,19,810/-లు (C) లో తెలిపిన విధముగా చెల్లించబడును.

b) గతములో జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ SA No.MC/004490/SP/P-2/2015-16, తేది.24-06-2015, మరియు గతములో స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.16/142, Dt.30-07-2015 ప్రకారము మంజూరు చేయబడిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.7,923/-లు చొప్పున, ది.01-07-2015 నుండి, మరియు పదవీ విరమణ పారితోషికము రూ.4,65,114/-లు పింఛనుదారుకు మంజూరు చేయబడినది.

c) i) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన రివైజుడు పదవీ విరమణపింఛను..రూ.16,762/-

| | |
|---|---|
| గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను | రూ. 7,923/- |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | రూ. 8,839/- |

ii) ప్రస్తుతము ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము. రూ.6,19,810/-

| | |
|---|---|
| గతములో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము. | రూ.4,65,114/- |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | రూ. 1,54,696/- |

2) 2015-PRC ప్రకారము సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.16,762/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత, లేదా ది.30-06-2020 వరకు, ఆ తదుపరి ది.01-07-2020 నుండి నెలకు రూ.10,536/-లు చొప్పున చెల్లించబడును.

కావున, సదరు 2015 PRC ప్రకారము సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ యస్.దావీదు, రిటైర్డు వాచ్‌మాన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-101212/2017) E.No.140130/2017)

47/526- ది.21-03-2016న లేటు వై.వెంకట శివ సుబ్బారావు, పి.హెచ్. వర్కరు, కోడ్ నెం.4892 వారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.యస్.ఎ.నెం.MC/004683/FP/P2/2016-17, Dt.14-02-2017 నందు ఈ దిగువ తెల్పిన చనిపోయిన పింఛను లాభములను సదరు పి.హెచ్. వర్కరు భార్య శ్రీమతి వై.రమాదేవి మరియు పిల్లల పేర్లతో నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.14,060/-లు చొప్పున ది.21-03-2016 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.3,72,520/-లు మూడు సమాన భాగములుగా (భార్య శ్రీమతి వై.రమాదేవి, కుమారుడు శ్రీ వై.వెంకటేశ్వర రావు మరియు కుమార్తె కుమారి వై.పద్మావతి గార్లకు),
3) కుటుంబ పింఛను శ్రీమతి వై.రమాదేవికి నెలకు రూ.14,060/-చొప్పున మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.20-03-2023 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.21-03-2023 నుండి నెలకు రూ.8,436/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, పింఛను మరియు పారితోషికములను చనిపోయిన శ్రీ వై.వెంకట శివ సుబ్బారావు, పి.హెచ్. వర్కరు కుటుంబ సభ్యులకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.F4-158334/2016)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

| | |
|---|---|
| నుండి: | టు: |
| శ్రీమతి ఎ. నాగకుమారి, | గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్ |
| సెక్రటరీ ఇన్‌ఛార్జి, | మరియు మేయరు గారికి |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు స్థాయీ సంఘ సభ్యులకు, |
| విజయవాడ. | విజయవాడ నగరపాలక సంస్థ, |
| | విజయవాడ. |

తేది: -3-2017

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

****

ది.10-3-2017 శుక్రవారం సాయంత్రం గం.4-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు : డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

## ది.10-3-2017 శుక్రవారం సాయంత్రం గం.4-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు

| | | |
|---|---|---|
| 1/480 | -- | ధృవీకరించడమైనది. |
| 2/481 | -- | ఒక టన్నుకు రూ.14.25 పైస. రేటుతో 3,50,800 టన్నుల చెత్తను తరలించుటకు టెండర్లు పిలిచి ఆమోదము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 3/482 | -- | ఒక టన్నుకు రూ.14.25 పైస. రేటుతో 3,50,800 టన్నుల చెత్తను తరలించుటకు టెండర్లు పిలిచి ఆమోదము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/483 | -- | ఆమోదించడమైనది. |
| 5/484 | -- | షాపుల లీజులు పున: పరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 6/485 | -- | షాపుల లీజులు పున: పరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది. |
| 7/486 | -- | మెస్సర్స్ దుర్గా భవానీ డ్వాక్వా గ్రూపు శ్రీ ఎస్.మల్లేశ్వరరావును తొలగించి అతని వద్ద పనిచేయుచున్న సిబ్బందిని విభజించి, బంగారుతల్లి మదర్ థెరిస్సా డ్వాక్వా గ్రూపు శ్రీమతి టి.రమణమ్మ వద్ద మరియు తెలుగు యువజన సంఘం డ్వాక్వా గ్రూపు శ్రీమతి పి.సత్యవతి వద్ద పనిచేయవలసినదిగానూ, అలాగే వారికి చెల్లించవలసిన వేతనములు శ్రీమతి పి.సత్యవతి, శ్రీమతి పి.రమణమ్మ ద్వారా చెల్లించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 8/487 | -- | ఆమోదించడమైనది. |

| | | |
|---|---|---|
| 9/488 | -- | ఆమోదించడమైనది. |
| 10/489 | -- | ఆమోదించడమైనది. |
| 11/490 | -- | పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. |
| 12/491 | -- | ఆమోదించడమైనది. |
| 13/492 నుండి 31/510 వరకు | -- | ఆమోదించడమైనది. |
| 32/511 | -- | ఆమోదించడమైనది. |
| **<u>అదనపు అంశములు</u>** | | |
| 33/512 | -- | ఆమోదించడమైనది. |
| 34/513 | -- | టెండరు ప్రక్రియ ద్వారా షెడ్యూల్డ్ క్యాస్ట్ వారికి కేటాయించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 35/514 | -- | ఆమోదించడమైనది. |
| 36/515 | -- | ఆఫీసు వారి సూచన ఆమోదించుచూ ఆదాయపు పన్నుతో పాటు సర్వీసు టాక్స్ కూడా వసూలు చేయుటకున్నూ మరియు జంతు వధ వ్యర్ధములను తొలగించు పనిని నగరపాలక సంస్థ సిబ్బంది చేయుటకు తీర్మానించడమైనది. |
| 37/516 | -- | ఆమోదించడమైనది. |
| 38/517 | -- | పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. |
| 39/518 | -- | పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది. |
| 40/519 | -- | ఒరిజినల్ లీజుదారులను గుర్తించి షాపులలో ఉన్న సబ్-లీజుదారులపై చర్యలు తీసుకొనవలసినదిగాను, అలాగే ఒరిజినల్ లీజుదారుల నుండి కమీషనరుగారి పేరుతో లీజు ఎక్స్‌టెన్షన్ కొరకు అర్జీలు సేకరించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 41/520 | -- | ఒరిజినల్ లీజుదారులను గుర్తించి షాపులలో ఉన్న సబ్-లీజుదారులపై చర్యలు తీసుకొనవలసినదిగాను, అలాగే ఒరిజినల్ లీజుదారుల నుండి కమీషనరుగారి పేరుతో లీజు ఎక్స్‌టెన్షన్ కొరకు అర్జీలు సేకరించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 42/521 నుండి 47/526 వరకు | -- | ఆమోదించడమైనది. |

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.